ఎమ్మెల్యే కేతిరెడ్డికి జన నీరాజనం

- గజమాలలతో సన్మానాలు, పూల వర్షంతో స్వాగతాలు

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డికి పట్టణంలో జనం నీరాజనాలు పలుకుతున్నారు. పట్టణంలోని 33,34,35,36,37,38,39,40 వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రతి వార్డులో అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి వీధిలో ప్రజలంతా పూల వర్షం కురిపించారు. గుమ్మడికాయలు, హారతులతో ఎమ్మెల్యేకి మహిళలు దిష్టి తీశారు. బాణసంచా కాలుస్తూ అభిమానులు జై కేతిరెడ్డి అంటూ నినాదాలు చేశారు. క్రేన్ల ద్వారా గజమాలలతో ఎమ్మెల్యేను వార్డు కౌన్సిలర్లు, నాయకులు సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే నమస్కరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షంషాద్‌బేగం, కౌన్సిలర్లు ఎర్రగుంట భాగ్యలక్ష్మి, బాలం ఓబుళమ్మ, చింతా మారుతిప్రసాద్, చింతా యల్లయ్య, చందమూరి నారాయణరెడ్డి, కడప రంగస్వామి వార్డు ఇన్‌చార్జ్‌లు బడన్నపల్లి కేశవరెడ్డి, బాలం గోపాల్, చాంద్‌బాషా, కేశవరెడ్డి, ఎస్‌వీ రమణారెడ్డి, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, దాసరి లక్ష్మినారాయణ(డీఎల్), గుర్రం రాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

ముదిగుబ్బ: జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం బీడుమర్రి గ్రామంలో ఎమ్మెల్యే ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా పేల్చి పూలతో స్వాగతం పలికి ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ బండారం ఆధారాలతో సహా బయట పడడంతో ప్రజలు ఆయన్ను చీత్కరించుకుంటున్నారని సత్యకుమార్ యాదవ్ కులస్తుడని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి వైదొలగుతానని సవాల్ విసిరారు. ఐదుగురు కేంద్ర మంత్రులు, సినిమా తారలతో ప్రచారం చేపట్టడం చూస్తుంటే కేతిరెడ్డి స్థాయి ఏమిటో ఇట్టే తెలుస్తోందన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించడానికి ధర్మవరం నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిని ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపీటీసీ ఓబుళమ్మ, నాయకులు చెన్నకేశవులు, సి. నారాయణస్వామి, లక్ష్మయ్య, పి. నారాయణ, ఆదినారాయణ, లక్ష్మినారాయణ, రామచంద్ర, నాగరాజు, వేమనారాయణ, బాలకృష్ణ, రామ్మూర్తి, నాగరాజు, నాగన్న, నాగేష్ , సి. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కేతిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న 38వవార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బీడుమర్రిలో అశేష జనవాహిని నడుమ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

క్లుప్తంగా

ముగిసిన పోస్టల్ బ్యాలెట్



పర్యవేక్షిస్తున్న ఆర్‌ఓ వెంకటశివరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్‌ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండోరోజు బుధవారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా ముగిసింది. రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్‌ఐ శ్రీనివాస్ పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ధర్మవరం నియోజకవర్గంలో 454, సత్యసాయి జిల్లాలోని మిగిలిన 5 నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్లు 14, ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్లు 83 మంది సద్వినియోగం చేసుకున్నారని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదే గెలుపు



మామిళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నేతలు

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మామిళ్లపల్లి గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కనగానపల్లి, బాలేపాళ్యం, కోనాపురం గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ అంకె అశోక్, మామిళ్లపల్లి సర్పంచ్ ఓబిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లికార్జున, నాయకులు తిరుపాలు, సూర్యనారాయణరెడ్డి,భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్, వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

కదిరి టౌన్: కుమతంపల్లి సమీపంలో బొలెరో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. గాండ్లపెంట మండలం కటారుపల్లికి చెందిన సయ్యద్ హుస్సేన్ బుధవారం రాత్రి స్వగ్రామం నుంచి కదిరి వస్తుండగా ప్రమాదం జరిగింది. స్థానికులు అతడిని వెంటనే కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తర్వాత అనంతపురం తీసుకెళ్లారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన 45 కుటుంబాల వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలో జనసేనకు షాక్ తగిలింది. ధర్మవరంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం 45 జనసేన కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలోకి చేరామని వారు తెలిపారు.

నేడు బత్తలపల్లిలో వైఎస్సార్‌సీపీ బహిరంగ సభ

బత్తలపల్లి: మండల కేంద్రంలోని రోడ్ల కూడలిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అధ్యక్షతన గురువారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్‌సీపీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

కేతిరెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

ధర్మవరం రూరల్: ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి ఆదిరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కోరారు. బుధవారం నాగలూరు గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ఫ్యాను గుర్తుకు రెండు సార్లు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మండల కన్వీనర్ నులక రామయ్య, ఉప సర్పంచ్ నాగలూరు మంజునాథరెడ్డి, దేవరకొండ రమేష్, సీనియర్ నాయ కులు శివారెడ్డి, గురుమూర్తి, పోతులయ్య, కొండారిపల్లి శంకర్, రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, ఆదినారాయణ, క్రిష్టారెడ్డి, అశోక్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఓబిరెడ్డి, నాగిరెడ్డి, నంద, నరసింహుడు, నరేంద్ర, మల్లి, గణేష్, వంశీ, శీనా, రాజారెడ్డి, దామోదర్, అంగడి కేశవయ్య, అనసూయమ్మ పాల్గొన్నారు.

తాడిమర్రి: చిల్లవారిపల్లి, మర్రిమాకులపల్లి, మద్దులచెర్వు, నార్శింపల్లిలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎంపీగా బోయ శాంతమ్మను అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు చిగుళ్లరేవు శ్రీనివాసరెడ్డి, మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేదిరెడ్డి కృష్ణారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాగలూరులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ఆచరణ సాధ్యం కాని టీడీపీ మేనిఫెస్టో



మార్కెట్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మక్బూల్



పట్నంలో బీఎస్ మగ్బూల్‌ను ఎడ్లబండిపై ఊరేగిస్తున్న ప్రజలు

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఆచరణ సాధ్యం కాని విధంగా టీడీపీ మేనిఫెస్టో రూపొందించారని, హామీల అమలుకు మూడు రాష్ట్రాల బడ్జెట్ కావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్, 34 వార్డు వీవర్ కాలనీ, పిల్లవంకకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు స్థానికులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ జగనన్నను సీఎం చేసుకుంటే ఏపీకి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. 2014 ఎన్నికల్లో 600లకుపైగా హామీలతో ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోను మాయం చేసిన ఘనడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను మెరుగుపరిచి సరైన విద్యను అందించడమే భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి అని చెప్పే జగనన్నకు, రాష్ట్ర ప్రజలకు మంచి మద్యాన్ని సరఫరా చేస్తానని చెప్పే చంద్రబాబుకు తేడాను ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ గోపాలక్రిష్ణ, కౌన్సిలర్లు ఇస్మాయిల్, నౌషాద్, రవి, ఓంప్రకాష్, బాబ్జాన్, ఈశ్వరయ్య, రామచంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పట్నంలో జోరుగా ప్రచారం

కదిరి అర్బన్: పట్నం గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మగ్బూల్ అహ్మద్ మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు మగ్బూల్ అహ్మద్‌కు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు ఆయన్ను ఎడ్లబండి, గుర్రంపై ఊరేగించారు. గ్రామంలో ప్రతి వీధి తిరిగి ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో అగ్రి అడ్వయిజరీ బోర్డు జిల్లా మెంబర్ సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

గ్రామగ్రామానా వైఎస్సార్‌సీపీ ప్రచారం



ఓరువాయి గ్రామంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్‌రెడ్డి, చాంద్‌బాషా



ఈతోడులో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న నాయకులు



రెక్కమానులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నల్లచెరువు: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, అత్తార్ చాంద్ బాషా అన్నారు. ఓరువాయి, నల్లచెరువు పంచాయతీల్లో వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ,సర్పంచ్ పంచరత్నమ్మ, ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ కార్యదర్శి నజీర్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పెద్ద మౌళాలి, కళ్లిపల్లి శ్రీనివాసులు, నరసింహారెడ్డి, హనుమంతురెడ్డి, వెంకటరెడ్డి, పోలం మాధవరెడ్డి, నాయకులు పల్లె వెంకటరెడ్డి, ఆనంద్‌రెడ్డి రెడ్డెప్పరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, చిన్న గంగిరెడ్డి ఎంఆర్ ఆంజనప్ప, శివారెడ్డి,అల్లాపల్లి రామాంజనేయులు, రఫి, అంజనేయులు, రామాంజనేయులు, రవులు, ఆదినారాయణ,శేఖర్‌రెడ్డి, బాబూరెడ్డి, బయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: ఈ ఎన్నికల్లో సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనాన్ని సృష్టించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత ఎంజీ రెడ్డి అన్నారు. ఈతోడు పంచాయతీ గ్రామాల్లో బుధవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ' ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: గొడ్డువెలగల, తుమ్మలబైలు, మలమీదపల్లి,తూపల్లి, గాండ్లపెంట, రెక్కమాను, సామాలగొంది, గాజులవారిపల్లి పెద్దతండా, కటారుపల్లి, కమతంపల్లి గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్‌అహ్మద్, బోయ శాంతమ్మను తరఫున వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఇంటిముంగిటే పథకాలు అమలు కావాలంటే మరో సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీ, ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీ, జెడ్పీ కోఆప్షన్‌సభ్యులు, జేసీఎస్ కన్వీనర్‌లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్ కాలనీలో సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పి కొత్తపల్లి పంచాయతీలో పార్టీ సీనియర్ నేత బాలక్రిష్ణనాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ధనియానిచెరువు పంచాయతీలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, మరికొమ్మదిన్నె పంచాయతీలో జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, వెలిచలమల పంచాయతీలో నాయకులు రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్ బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

19న కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 19న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు జయసింహ, ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి తెలిపారు. స్థానిక సాంస్కృతిక మండలిలో బుధవారం రోటరీక్లబ్ సభ్యులు కంటి వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులతో కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించి చూపును అందిస్తామని తెలిపారు. క్లబ్ కార్యదర్శి నాగభూషణ, క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి, సభ్యులు సత్రసాల ప్రసన్నకుమార్, రామకృష్ణ, రత్నశేఖర్ రెడ్డి, సోలిగాళ్ల వెంకటేషులు, దాత పాలగిరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్

రామగిరి: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పేరూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, దివ్యాంగులైన గుడుసాల ఈశ్వరయ్య, బొమ్మయ్యగారి శ్రీనివాసులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి మోహన్, గొని వెంకటరెడ్డి, బేగుల రాజు, ప్రసాద్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సీతారామయ్య జూనియర్ కళాశాలలో బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవహారాలను మతం నుంచి వేరు చేయాలని, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. నీటిని అరుదైన సంపదగా పరిగణిస్తూ జాతీయ నీటి విధానాన్ని రూపొందించాలని తెలిపారు. శుభ్రమైన తాగునీరు దేశంలోని అన్ని ఇళ్లకు సరఫరా చేయాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య, జేవీవీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నరేంద్రబాబు, లోకేష్, పర్వతయ్య, సురేష్, ఖలందర్, ప్రసాద్, నరేంద్ర, నారపరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దు



ఉప్పర్లపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ప్రసన్నాయపేటలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బత్తలపల్లి: టీడీపీ నేతలు చెప్పే బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైస్ ఎంపీపీలు గజ్జల వెంగళరెడ్డి, సాకే పార్వతి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం గుమ్మళ్లకుంట ఎస్సీ కాలనీ, ఉప్పర్లపల్లి, ఎం.చెర్లోపల్లి, చీమలనాగేపల్లి, గంటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ కేతిరెడ్డి పెద్దారెడ్డి, బోయ శాంతమ్మల ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, సర్పంచులు చల్లా కరుణాకర్‌నాయుడు, చెడిపోతుల గోపాల్, అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, తప్పెట ఆంజనేయులు, మాజీ సర్పంచు గొల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, బీసీ సెల్ నాయకులు రామాంజనేయులు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, గుర్రం నరసింహారెడ్డి,బండి వీరనారప్ప, చెన్నారెడ్డి, అనంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సింగమనేని సూరీ, వెంకటేష్, ఇంగ్లీష్ కాటమయ్య, ముసుగు సాంబ, పాల్యం అప్పస్వామి, డీలర్ నాగభూషణ, జాంపుల చంద్రమోహన్, హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న ప్రచారం

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి, పులేటిపల్లి, చెన్నేకొత్తపల్లి తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి గ్రామాల్లో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ప్రచారంలో ఐటీ వింగ్‌కు చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచార హోరు

రామగిరి: మండలంలోని పేరూరు, పెద్దకొండాపురం, ఎంసి.పల్లి, నసనకోట, మాదాపురం, రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాల్లో బుధవారం నాయకులు ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు రాజేష్, నరేంద్ర, సిద్ధన్న, రామ్మూర్తి, చెన్నకేశవరెడ్డి, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్, దాసరి మోహన్, రామాంజనేయులు, ఆదిరెడ్డి, జయచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మారుతీరెడ్డి, నర్సిరెడ్డి, మల్లికార్జున, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Maqbool B S,** Door No. 9-160-4, Madanapalli Road, Kadiri, Sri Sathya Sai District, Andhra Pradesh - 515 591.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**
(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections HOP / AP LA - 2024**

Name of Constituency : **161- KADIRI ASSEMBLY CONSTITUENCY.**

I, **Maqbool B S** (name of candidate), A candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending criminal cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence (s) & punishment imposed
1	Not applicable	Cr.No.344/2023 of Kadiri Town Police Station	Sec. 188, 341 r/w 34 IPC and Sec.3 of Public Property Damage Act; (1) Disobedience to order duly promulgated by public servant; (2) Wrongful restraint; (3) Acts done by several persons in furtherance of common intention; (4) Mischief of causing damage to public property:	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.
Note: (i) Details should be given separately for each case in separate rows.
(ii)The matter in newspapers should be in font size of at least 12.

Sd/- Maqbool B S